నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
సంచిక : 106 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 15-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**


ఆటవెలది

కోట్లు కూడబెట్టి కోటీశ్వరుండైన
సంతసంబురాదు సత్యముగను
మంచిమిత్రుడున్న మనసునానందంబు
పేదనైననేమి ప్రేమ కలుగు

మీ
విజయప్రసాద్ నలమాసు
తెలుగు బోధకులు

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

**న్యూఢిల్లీ, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను

-మిగతా 2 లో



# రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు

## పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బీఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

**నల్గొండ, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ-మిగతా 2 లో

# చైనా టూర్‌లో జైశంకర్

- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం
- విభేదాలను వివాదాలుగా మార్చకూడదు
- చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో జైశంకర్ భేటీ

**బీజింగ్, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ చైనాకు సూచించారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ సంఘర్షణగా మారకూడదని జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. -మిగతా 2 లో





# వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

- ఏపీ ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి

**ఖమ్మం జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. -మిగతా 2 లో


# కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

## కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి



- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- రైతుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాట విమర్శలు

**హైదరాబాద్ జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ -మిగతా 2 లో



# రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుంది

- పూజలు సక్రమంగా జరిపించడం లేదు
- ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయి
- రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత

**హైదరాబాద్,**
సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా

-మిగతా 2 లో




# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం
- అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్,**
షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ - 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. -మిగతా 2 లో

# తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

- కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు




**న్యూఢిల్లీ,**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన

-మిగతా 2 లో

# దేశవ్యాప్తంగా పలుచోట్ల ఐటి దాడులు



- ఆదాయపు పన్ను మినహాయింపు బోగస్ సర్టిఫికెట్లతో బురిడీ

**న్యూఢిల్లీ జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అక్రమ పద్ధతుల్లో ఆదాయపు పన్ను మినహాయింపులు పొందే విషయంలో పన్ను చెల్లింపుదారులకు సాయపడుతున్న వ్యక్తులు, సంస్థలపై ఆదాయ పన్ను విభాగం కొరడా ఝుళిపించింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సోమవారం దాడులు చేపట్టింది-మిగతా 2 లో

## రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు– నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు–కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను ఛేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా పలుచోట్ల ఐటి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

పన్ను మినహాయింపులు పొందేందుకు అవసరమైన బోగస్ పత్రాలు సమకూర్చడంలో వ్యక్తులు, సంస్థలు సాయపడుతున్నాయన్న సమాచారం మేరకు ఐటీ– విభాగం ఈ సోదాలు నిర్వహించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు, ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల పేరిట నకిలీ బిల్లులు సమకూరుస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. పాత పన్ను విధానంలో సెక్షన్ 80జీజీసీ కింద వ్యక్తులు ఎవరైనా రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వొచ్చు. ఈ మొత్తాన్ని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపుగా చూపించుకోవచ్చు. ఇదే అదునుగా కొందరు మధ్యవర్తులు బోగస్ డొనేషన్లను పన్ను చెల్లింపుదారులకు సమకూరుస్తున్నట్లు– ఐటీ– విభాగం గుర్తించింది. ఆపరేషన్‌లో భాగంగా సంస్థలతో పాటు– పన్ను సలహాదారులు, అకౌంటెంట్ల కార్యాలయాల్లోనూ ఈ సోదాలు నిర్వహించింది. అనుమానిత మినహాయింపులు ఉన్నాయయని, రివైజ్డ్, అప్‌డేట్ చేసిన రిటర్నులు దాఖలు చేయాలంటూ ఐటీ విభాగం సూచించినప్పటికీ కొందరు పన్ను చెల్లింపుదారులు పెడచెవిన పెట్టడంతో దేశవ్యాప్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టింది.

## షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లు–గా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ స్లపైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు.

## రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు– వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

(మొదటి పేజీ తరువాయి)

నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రనికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ– చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

## వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు–బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు– ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు–, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు–కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు–కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శు భసూచకమని అన్నారు.

## చైనా టూర్‌లో జై శంకర్

(మొదటి పేజీ తరువాయి)

టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయని తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీ–వల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు–చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నాని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

## 2025 జూలై 15, మంగళవారం -తెలుగు పంచాంగం




మాసం - పక్షం

ఆషాఢమాసం (అమాంత) శుక్లపక్షం

తిథి

త్రయోదశి: సాయంత్రం 5:58 వరకు

చతుర్దశి: ఆపై రాత్రి వరకూ కొనసాగుతుంది

నక్షత్రం

మఘ: ఉదయం 7:17 వరకు

పూర్వఫల్గుని: ఆపై తదుపరి ఉదయం 6:29 వరకు (జూలై 16)

శుభ సమయాలు

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 - 5:05

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 - 12:52

అశుభ సమయాలు

రాహుకాలం: మధ్యాహ్నం 3:36 - 5:13

యమగండం: మధ్యాహ్నం 9:10 - 10:47

గులిక కాలం: మధ్యాహ్నం 12:23 - 2:00

దుర్ముహూర్తం: ఉదయం 8:17 - 9:10

వర్జ్యం: రాత్రి 1:06 - 2:51 (జూలై 16)


# బీసీలకు రిజర్వేషన్ డ్రామా..

• స్థానిక ఎన్నికల వాయిదాకు కుట్ర: రవీంద్ర కుమార్



మిర్యాలగూడ, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికే బీసీలకు రిజర్వేషన్ డ్రామా నడుపుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీల్లో ఒక్కదాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. బీసీ ఉపకులాల వర్గీకరణ, ఎంబీసీలకు మంత్రి వర్గం ఏర్పాటు వంటి అంశాలు పూర్తిగా విస్మరించబడ్డాయని తెలిపారు. "బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తోంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం బీసీలకు అన్యాయం చేయడమే," అని రవీంద్ర కుమార్ అన్నారు.

# కరీంనగర్ ప్రజావాణిలో యుఎస్ఎఫ్ఐ వినతి



కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు మౌలిక వసతులు కల్పించి పక్కా భవనాలు నిర్మించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని, ప్రైవేట్ అద్దె భవనాల్లో కనీస సౌకర్యాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగుతుండడం ఆందోళనకరమని యుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అభిలాష్ తెలిపారు.పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన వసతులు కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో వినతి వెల్లడించారు.

## కల్వకుర్తి లో ప్రజా కవి ,ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటు

వైఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడు కు ఘన సన్మానం



కల్వకుర్తి, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్): అర్ధ శతాబ్ద కాలంగా పీడిత ప్రజల కోసం ప్రాణం పోయిన పర్వాలేదు పాట మాత్రం మానని గన్నులో ఉండే తుపాకి తూటను గద్దర్ వెన్నులో ఇముడ్చుకోని గోసి,గొంగడేసికాళ్ళకు గజ్జేకట్టి గంతులేసి గానంచేస్తూ పాటై, మాటై, ఆటై , తెలంగాణ గానమై, సాంస్కృతిక వారధై ప్రజా యుద్ధనౌకై విప్లవమే తన నినాదమై కొనసాగిన అత్యంత ప్రతిభావంతమైన కవి ,గాయకుడు గద్దర్ అన్నకు వినమ్రంగా విప్లవ జోహార్లు. తెలుపుతూ విగ్రహా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ప్రజా ఉద్యమకారులు అడ్వకేట్ శర్మన్న ఆద్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ఉద్యోగ సంఘాల నేతలు జననాట్య మండలి గాయకులు విద్యావంతులు, కళాకారులు వైఆర్ఎం జూనియర్ & డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సదానందం గౌడు ను ఘనంగా శాలువా కప్పి సన్మానించి ఆనందం వ్యక్తం చేశారు.

# గాంధీనగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి శంకుస్థాపన



కుత్బుల్లాపూర్, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్మించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు దేవాలయ నిర్మాణం తమ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావడమే కాక, సామాజిక సమైక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పోశెట్టి గౌడ్, ప్రభాకర్, మల్లేష్, సధానంద్ గౌడ్, ప్రకాష్, రమాదేవి, చారి, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రావలసిన వేతనాన్ని ఇప్పించిన కార్మిక నాయకుడు రవి



గచ్చిబౌలి, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఇంద్రనగర్‌లో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులకు రావలసిన వేతనాన్ని బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఇప్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా బిల్డింగ్ మేస్త్రి సురేష్ వద్ద పనిచేస్తున్న సత్తి, బోలు, చోటు అనే ముగ్గురు కార్మికులకు ఈ సంవత్సరం మార్చ్ నెలకు సంబంధించిన ఒక లక్షా డెబ్బై వేల రూపాయల వేతనం ఇవ్వకుండా మేస్త్రి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమ సమస్యను తోటి కార్మికుల సలహాతో కార్మిక నాయకుడు రవి దృష్టికి తీసుకెళ్లిన కార్మికులు, ఆయన కార్యాలయానికి వెళ్లి వివరించారు. వెంటనే స్పందించిన రవి మేస్త్రి సురేష్‌ను కలిసి పలుమార్లు చర్చించి, కార్మికులకు రావలసిన మొత్తం వేతనాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, "మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



నందిగామ, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం తాళ్ల గూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో 10లక్షల రూపాయలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,అనంతరం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల ను నాటిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సిం లు,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,,కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణా, కుమారస్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి, నర్సింలు,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు 1:3 పద్ధతిలో పిలుపు

వనపర్తి,జులై 14 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లా విద్యాశాఖాధికారి,ఎక్స్ ఆఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, జిఎస్ఎస్ఏ. వనపర్తి కార్యాలయమువారు,కేజిబివి ఆత్మకూర్ ప్రత్యేకాధికారిణ ఖాళీగావున్నా పోస్టుకు అభ్యర్థులను1:3 పద్ధతిలో పిలవడం జరుగుతుందని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలములో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయములో ప్రస్తుతము ఖాళీగా ఉన్న ప్రత్యేకాధిరారిణి పోస్టును భర్తీ చేయుకుకై 2023 సంవత్సరములో అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జాబితా నుండి కమిటి మెంబర్లు కార్యాలయపు సిబ్బందితో 113 మెరిట్ రోస్టర్ ప్రకారముగా తుది జాబితాను తయారు చేసి. అట్టి జానితలోని అభ్యర్థులను తేది 15.07.2025న వనపర్తి.వీబ్లీ.కం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పిలువడం జరుగుతుంది. ఇట్టి జాభితను వెబ్సైట్ నందు ఉంచడం జరుగుతుంది. తదుపరి చివరగా తుది జాబితను 11 ప్రకారముగా తయారు చేయడం జరుగుతుందనిజిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్ ఆఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి (టీ ఎస్ పి ఎస్ ఏ వనపర్తి )సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు

# నాసా విజ్ఞాన యాత్రలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘనత

• అభినందించిన ఎం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) సర్దార్ పటేల్ నగర్‌లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల అమెరికాలోని నాసా కేంద్రంలో నిర్వహించిన అంతరిక్ష విజ్ఞాన యాత్రను విజయవంతంగా పూర్తి చేసి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారిని కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాయి లహరిక, శ్యామ్ స్వరూప్ లను ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి అంతర్జాతీయ విజ్ఞాన యాత్రలు విద్యార్థులలో విజ్ఞానపరమైన అభివృద్ధికి దోహదపడతాయి. తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఇది ఒక అరుదైన అవకాశం" అని పేర్కొన్నారు.విద్యార్థులను ప్రోత్సహించి పంపిన తల్లిదండ్రులు, నాసా ఇంచార్జీలను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి, సుభాషిణి, ఎ.జి.ఎం. శివరామకృష్ణ, ఆర్.ఐ. పద్మజ, కోఆర్డినేటర్లు మురళీకృష్ణ, వెంకటశివ, డీన్, ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ కమిటీ మెంబర్ బుర్ర ఆంజనేయులు గౌడ్‌కు ఘన సన్మానం



ఎలిగేడు, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన సీనియర్ పాత్రికేయుడు బుర్ర ఆంజనేయులు గౌడ్‌ను భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఘనంగా సన్మానించింది. సోమవారం ఆయన కరీంనగర్ జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అకినపల్లి నాగరాజు మాట్లాడుతూ, "ఆంజనేయులు నియామకం మన ప్రాంతానికి గర్వకారణం. ఆయన పాత్రికేయ సేవలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందకరం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు, కేశెట్టి లక్ష్మణ్ కుమార్, మల్యాల వేణుగోపాల్, సుద్దాల వెంకటేష్, తోర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణకు వాసెక్టమీ శస్త్ర చికిత్సలు



కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాసెక్టమీ శస్త్ర చికిత్సల క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ వెంకటరమణ, ఫ్యామిలీ ప్లానింగ్ అధికారి శస్త్ర చికిత్సల ప్రాధాన్యతను వివరించారు. జూలై 17న కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రుల్లో వాసెక్టమీ, ట్యూబెక్టమీ ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బీసీ సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం సచివాలయంలో సీఎస్ కి వినతిపత్రం



హైదరాబాద్, జులై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్) రాష్ట్రంలో బీసీలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు R కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, నీలం వెంకటేష్ ముదిరాజ్, యువజన సంఘం అధ్యక్షుడు మోది రాందేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.వారు రాష్ట్రంలో రాజకీయ, విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు, సబ్సిడీ రుణాలు, విద్యా పథకాలు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# డిటిడబ్ల్యూఓ ను తక్షణమే తొలగించాలి

•వేముల రాజు




**దేవరకొండ, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డిటిడబ్ల్యూఓ) నిర్లక్ష్యంగా వ్యవహరించారని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు మండిపడ్డారు. సోమవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'సంఘటన జరిగినా ఇప్పటివరకు డిటిడబ్ల్యూఓ కనీసం ఆసుపత్రికి కూడా రాకపోవడం దారుణం. జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆశ్రమ పాఠశాలలో వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ముదిగొండ ఆశ్రమ పాఠశాల ఘటనకు బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, డిటిడబ్ల్యూఓ ను తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి క్షేత్రస్థాయిలో ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి

•కలెక్టర్ పమేలా



**కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లాలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు వంటి అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలంటే ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మౌలిక వసతుల కల్పన పనులు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, టాయిలెట్లు తదితర పనులను నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై అర్హుల ఎంపిక, పెండింగ్ కోర్టు కేసులకు కౌంటర్‌ల దాఖలూ, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపే వ్యవహారాన్ని కట్టడి చేయాలన్నారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

**- ప్రజావాణిలో 339 దరఖాస్తులు**
అదే విధంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 339 దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ పమేలా, వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేసి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.




# సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

• కప్పాటి పాండురంగా రెడ్డి



**కందుకూరు, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని బాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిగింది. గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, కమిటీ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా గ్రామానికి 35 ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 30 ఇళ్లకు నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రెండు పడకగదుల ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పార్టీలకు అతీతంగా పేదలకు ఇళ్లు మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవులపల్లి కృష్ణ, యాలాల రాఘవేందర్, మలగల విజయ్, నవీన్ గౌడ్, పగడాల సుధాకర్, కత్తుల శ్రీశైలం, జంగిర్, కటం దేవేందర్ గౌడ్, భాస్కర్, మద్దెల శ్రీశైలం, సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మీర్ పేట్,జులై 14 (నిలగిరి ఏక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి," అని అధికారులను ఆదేశించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు



సాగుతున్నాయని, వీటి కోసం రూ. 5611 కోట్లు నిధులు ఖర్చవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్‌డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి

• కల్వకుర్తి ఆర్డీవో శ్రీను




**కడ్తాల్, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.కల్వకుర్తి ఆర్డీవో శ్రీను అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో బూతు లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం పట్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. బూతులెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు మృతి చెందిన వారి పేర్లను విధిగా తొలగించాలని అన్నారు. ఓటర్ నమోదులో బి ఎల్ ఓ లు నిర్లక్ష్యం చేయకూడదని ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్ బేగం, రెవెన్యూ అధికారు, బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ కల్యాణి పై తీవ్ర విమర్శలు

• చర్యలకు ప్రజా సంఘాల డిమాండ్




**నాగర్‌కర్నూల్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో కేజీబీవీ ఇంగ్లీష్ టీచర్ కల్యాణి విధానంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జూలై 14న ప్రజా సంఘాలు, విద్యార్థి, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తూ ఆమెను విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వీరిచే ఉద్ఘాటించబడిన సంఘటనలలో విద్యార్థులపై మానసిక, శారీరక వేధింపులు, సిబ్బందిని బెదిరింపుల విషయాలు ఉన్నాయి. గతంలో అమ్రాబాద్‌లో సస్పెండ్ అయినప్పటికీ, తిరిగి పోస్టింగ్ ఇవ్వడం వివాదాస్పదమన్నారు ఆమెను ఎస్డీపీ కార్యాలయానికి సరెండర్ చేసినా, తిరిగి విధుల్లోకి తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. పెంటవెల్లి కేజీబీవీకి ఇచ్చిన ఆర్డర్‌ను వెనక్కి తీసుకుని, తక్షణమే సేవల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలా జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.

# జర్నలిస్ట్ కేపీ కారు అద్దాలు ధ్వంసం..

•అర్ధరాత్రి అగంతకుడి నిర్వాకం.

**మహేశ్వరం,జులై 14(నిలగిరి ఎక్స్ ప్రెస్):**
నిత్యం తన అక్షరాల ద్వారా అభ్యుదయాన్ని సృష్టిస్తూ జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాస్తూన్న ఎం.డి ఖాజాపాష (కేపీ) తార్ జీప్ కారు అద్దాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. ఇటీవల పలు అంశాల మీద ఆసక్తికరమైన కథనాలను అందిస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్ట్ కెపి వార్తల్లో నిలిచాడు. దీనితో అతనిపై అక్కసు తోనే ఎవరో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని భావిస్తున్నారు. కేపీ ఇంటి పక్కన గల పార్కింగ్ స్థలంలో



చాలా కార్లు పదుల సంఖ్యలో నిలబడి ఉంటాయి. కానీ ప్రత్యేకంగా కేపీ కారును మాత్రమే టార్గెట్ చేసి అద్దాలను పగలగొట్టారు. వాహనం వెనుక భాగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. 12 గంటలు దాటక సిసి ఫుటేజ్ లో నమోదైన అంశాలను పరిశీలిస్తే ఆ సమయంలో కుక్కలు కారు వద్దకు వచ్చి అరిచాయి. కారు అద్దాన్ని దోహదం చేసిన శబ్దాలు పెద్దగా వినిపించాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు. జర్నలిస్ట్ కేపీ వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నందుకే తట్టుకోలేని కొందరు నాయకులు ఈ విధ్వంసానికి పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. కాగా దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ
- హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్లలో విద్యార్థుల ధర్నా

**చేవెళ్ల,జూలై 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల కేంద్రంలో..పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్స్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్ లోని రూ.8700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ర్యాలీ , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరేండ్లుగా పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో



ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా విద్యార్థు లకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల క్లాసులు నష్టపోతు న్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా వ్యవస్థ పట్ల రేవంత్రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామన్న రేవంత్రెడ్డి.. ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. నేటికి విద్యారంగానికి మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండి. సమీర్ , యశ్వంత్,ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి , చరణ్ గౌడ్, మాల చందు,బేగరి తేజ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు చిరంజీవి, ప్రశాంత్, ఆకాష్, సోఫియాన్, మోసిన్, అజర్, వంశీ, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో ఆపరేషన్ ముస్కాన్

- మైనర్ బాలుడు రెస్క్యూ



**మాడుగుల, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మాడుగుల మండలంలోని అన్నెబోయినపల్లి శివారులో ఉన్న వెంకటేశ్వర పౌల్ట్రీ ఫారంపై మధ్యాహ్నం పోలీస్ బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ రైడ్‌లో పౌల్ట్రీ ఫారంలో పనిచేస్తున్న ఒక మైనర్ బాలుడు గుర్తించబడినట్టు సమాచారం. ఇన్‌స్పెక్టర్ పోలీస్ ప్రకారం, బాల కార్మికులపై చర్యలు తీసుకునే ఉద్దేశంతో నిర్వహించిన ఈ తనిఖీలో బాలుడిని రెస్క్యూ చేసి, ఇట్టి సంఘటనపై విచారణ కొనసాగుతున్నది. యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా చిన్నారులను శ్రమ శిక్షణ, బానిసత్వం వంటి పరిస్థితుల నుంచి విముక్తి చేయడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటోంది.

# రవి నారాయణరెడ్డి నగర్‌లో సీసీ రోడ్లకు 84 లక్షల మంజూరు



**కుత్బుల్లాపూర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 గాజులరామారం డివిజన్ పరిధిలో రవి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 కాలనీలో రోడ్ నెంబర్ 6, 7, 8, 9 గల్లీల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు ?84 లక్షల నిధులు మంజూరయ్యాయి. కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు సంబంధిత అధికారులతో చర్చించి ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. అనంతరం ఆయన కాలనీలో పర్యటించి, మంజూరైన రోడ్లను బస్తీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రజా పాలనలో ముఖ్యమని, గత 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రస్తుతం మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాధం, సురేష్, మహేష్, జగన్నాధం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి


- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులతో సమావేశమై ప్రయాణికుల ఇబ్బందులు, స్టేషన్‌లో ఉన్న సమస్యలు గురించి వివరంగా చర్చించారు.గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రయాణికుల రాకపోకలతో పాటు సరుకు రవాణాకు కీలక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా స్టేషన్‌ను ఆధునీకరించేందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపు, లిఫ్ట్ సౌకర్యం, హై లెవెల్ ప్లాట్‌ఫామ్ నిర్మాణం, ప్రధాన రైళ్ల హాల్టింగ్ వంటి అంశాలపై చర్యలు తీసుకున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, విభిన్న శాఖల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 152 ఫిర్యాదులు

- చర్యలకు కలెక్టర్ ఆదేశాలు



**రంగారెడ్డి, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలపై స్పందన మరింత వేగవంతం అవుతోంది. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 152 ఫిర్యాదులు అందాయి. వీటిలో 130 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు, మిగిలిన 22 ఇతర శాఖలకు సంబంధించినవిగా గుర్తించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలి అని సంబంధిత అధికారులకు ఆదేశించారు ప్రజల సమస్యలపై స్పందనలో ఆలస్యం లేకుండా, శాఖల వారీగా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 77 ఫిర్యాదులు

- సత్వర పరిష్కారానికి అదనపు కలెక్టర్ పి. అమరేందర్ ఆదేశం



**నాగర్‌కర్నూల్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 77 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అమరేందర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి అని ఆదేశించారు. ప్రజా సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రవికుమార్, శోభా, వెంకట్, నారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**నాగర్‌కర్నూల్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పలువురు ఫిర్యాదుదారులు హాజరయ్యారు. మొత్తం 22 మంది తమ సమస్యలతో కార్యాలయాన్ని ఆశ్రయించగా, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా వారితో మాట్లాడారు. ప్రతి ఒక్కరినీ అడిగి వారి సమస్యలని తహతహలతో తెలుసుకున్న ఎస్పీ గారు, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలవైపు దృష్టి సారించాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, అందిన ఫిర్యాదుల్లో 12 భూ తగాదాలకు, 9 న్యాయ సంబంధిత అంశాలకు, ఒకటి కుటుంబ సమస్యకు సంబంధించినది. ప్రజావాణి వేదికగా ఎస్పీ కార్యాలయం ప్రజల బాధలను నేరుగా విన్న విధానం ప్రజా అనుబంధానికి ప్రతిరూపంగా నిలిచింది.

# నకిలీ మందుల దందాపై సీబీసీఐడీ విచారణకు ఏఐవైఎఫ్ డిమాండ్





**కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లాలో మెడికల్ ఏజెన్సీల ఆధ్వర్యంలో నకిలీ మందుల తయారీ, విక్రయాలు తీవ్రంగా సాగుతున్నాయి. వాటిపై సీబీసీఐడీ ద్వారా విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేంద్ర జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణకు కేంద్రంగా నకిలీ మందుల తయారీ చక్రం బలంగా నడుస్తోందని, డ్రగ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యం, ఫార్మసీ ఏజెన్సీలతో అనుబంధం వల్ల అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ హెచ్, హెచ్1 కేటగిరీల్లోని మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం, నాణ్యత ప్రమాణాల పరీక్షలు లేకపోవడం అధిక శాతం దందాకు దారితీస్తోందన్నారు. తెలంగాణలో ముడి పదార్థాల లభ్యతను ఆమోదించుకుని నకిలీ ఫార్మసీ కంపెనీలు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచిన పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య సేవల దూరంగా ఉన్నారని వివరించారు. మెడికల్ ఏజెన్సీలపై ప్రత్యేక దృష్టితో విచారణ చేపట్టాలని, లేదంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పాలనపై పెన్షనర్ల ఆవేదన

•ఉప్పల రామేశం వ్యాఖ్యలు

కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గత 11 ఏళ్లలో దేశ అభివృద్ధి సాధించినా, ప్రధాని మోడీ పాలనలో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అన్యాయానికి గురయ్యారని ఉప్పల రామేశం ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో నిలిపివేసిన 36 వాయిదాల కరువు భత్యం ఇప్పటివరకు విడుదల చేయకపోవడం, పార్లమెంట్ సభ్యులకు మాత్రం వేతనాలు, పెన్షన్లు, అరియర్స్ పెంచుకోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ఉద్యోగులతో పోలిస్తే కేంద్ర ఉద్యోగులకు తక్కువ పెన్షన్, ఆరోగ్య వసతుల లోపం, కోర్టు తీర్పుల అమలు లేకపోవడం వంటి సమస్యలు పెరిగిపోతున్నాయని తెలిపారు. రైల్వే ప్రయాణాల్లో వృద్ధులకు రాయితీలు రద్దు చేసి ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడం పేద, మధ్య తరగతి వృద్ధులపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఒక నివేదిక ప్రకారం, సికింద్రాబాద్ జోన్‌లో టికెట్ రద్దుల ద్వారా 800 కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ, ప్రయాణికుల సంక్షేమంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. బీజేపీకి ఓటు వేసే వృద్ధులు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని, వారి శాపం, ఉసురు దేశానికి మంచిది కాదని హెచ్చరించారు. బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసాత్మక ఘటనలు, రక్షణ లోపం, పార్లమెంట్ సభ్యుల నిర్లక్ష్యం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, జనసంఘ్ నుంచి బీజేపీకి తమ నమ్మకం కొనసాగుతున్నా, ప్రస్తుత పరిస్థితులు బాధాకరంగా ఉన్నాయని ఉప్పల రామేశం పేర్కొన్నారు.

## షాలిని విద్యాసంస్థపై అసైన్డ్ భూమి వివాదం




కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లోని సర్వే నంబర్లు 574, 576లో ఉన్న 15-17 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని షాలిని విద్యాసంస్థ అక్రమంగా రిజిస్టర్ చేసుకుని రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఏఐఎఫ్బీ జిల్లా కమిటీ ఆరోపించింది. ఈ మేరకు జూలై 14న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించగా, కలెక్టర్ పక్కనే ఉన్న రెవెన్యూ డివిజనల్ అధికారిని పిలిచి వివరాలు ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. 2007లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని తిరిగి సంస్థ అధీనంలో ఉంచడం, ప్రభుత్వ భూమి మీద నిర్మాణాలు జరగడం దుర్మార్గమని ఏఐఎఫ్బీ నేత బండారి శేఖర్ ఆరోపించారు. అసైన్డ్ భూములను కబ్జా చేసినవారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్బీ జిల్లా నాయకులు కామెర బద్రి, ప్రశాంత్ కుమార్, లచ్చుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగునూరులో విద్యార్థులకు మోదీ కానుక



కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా నగునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. మోదీ కానుక పేరుతో 72 మందికి ఈ సౌకర్యం కల్పించారు. మండల ఎంఈఓ కాసుల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, బీజేపీ నేత తాళ్లపల్లి శ్రీనివాస్, మాడిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సైకిళ్లు ఇవ్వడం అభినందనీయం అని తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థుల ఆనందం వ్యక్తపరిచారు.


## పెద్దపల్లిలో మంత్రుల సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ



పెద్దపల్లి, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)
జూలై 16న జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగనున్న సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర

•కరీంనగర్ జిల్లాలో 78,179 కొత్త రేషన్ కార్డులు



మానకొండూర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టగా, కరీంనగర్ జిల్లాలో 78,179 కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పత్రికా ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. జిల్లాలోని 16 మండలాల్లో దరఖాస్తు చేసినవారిలో మొదటి దశలో 38,282, రెండో దశలో 47,120 మందికి కార్డులు మంజూరయ్యాయి. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా 18,484, మానకొండూర్ మండలంలో 5,113, హుజూరాబాద్‌లో 6,031, గంగాధరలో 5,159 కార్డులు పంపిణీ కానున్నాయి. ఈ కొత్త కార్డుల ద్వారా చౌకధరల దుకాణాల నుంచి సన్న బియ్యం పొందే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణలో రేషన్ కార్డులపై నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా నిలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## తీన్మార్ మల్లన్నపై మహిళా సంఘాల ఫిర్యాదు

• కవితపై అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం



కరీంనగర్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై బీసీ కుల సంఘాలు, తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్, మహిళా విభాగాలు కలిసి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు క్రరె పావని రవి మాట్లాడుతూ, "ఒక మహిళా ప్రజాప్రతినిధి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ అంశంపై కవిత చేసిన కృషిని గుర్తించకుండా, ఆమెపై "కంచం పొత్తు ఉందా? మంచం పొత్తు ఉందా?" వంటి వ్యాఖ్యలు చేయడం మహిళా లోకాన్ని అవమానించడమే అని సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ కార్యక్రమంలో గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పూసాల రణధీర్, మడిపెల్లి వినీత్, గంటల రేణుక, గుబురే సుజాత, పాదం అజాంతా తదితరులు పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.

## ఇసుక లారీ ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



పెద్దపల్లి, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మంథని మండలంలోని అడవి సోమన్‌పల్లి గ్రామంలో పది రోజుల క్రితం జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాగే శ్రీనివాస్‌ను ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ రోజు పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో ఇసుక లారీలు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా రోడ్లపై ఇష్టం వచ్చినట్లు పార్క్ చేసి, అతివేగంతో నడుపుతున్నారని పేర్కొన్నారు. దీని వల్ల అమాయక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం, డ్రైవర్ల నిర్లక్ష్యం ఇలాంటి ఘటనలకు కారణమవుతోందన్నారు. ఇసుక రవాణా నియంత్రణ కోసం సంబంధిత శాఖలతో సమావేశమవతానని తెలిపారు. ప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి ఈ విషయం తీసుకెళ్తానన్నారు. ఇకపై ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తలమడుగులో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరించిన మంత్రి వివేక్




ఆదిలాబాద్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తలమడుగు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనంగా ఆవిష్కరించారు. డప్పు, వాయిద్యాలతో దళిత సంఘాలు, స్థానిక ప్రజలు మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్, కంది శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ సేవలకు నివాళులు అర్పించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలోనే ప్రభుత్వం నడుస్తోంది. సమాన హక్కులు, అవకాశాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం," అని పేర్కొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఎరువుల లభ్యతపై ఎంపీ సమీక్ష



రామగుండం, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో యూరియా కొరత నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆర్ఎఫ్‌సిఎల్‌ను సందర్శించి ఉత్పత్తి, సరఫరా అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడనున్నట్టు హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలపై కూడా చర్చించి మద్దతు అందిస్తానని పేర్కొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ గేట్ 49 వద్ద ఆర్‌ఓబీ కోసం ఎంపీ వంశీకృష్ణ కృషి



రామగుండం, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పట్టణంలోని ట్రాఫిక్ గేట్ నెం.49 వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆర్‌ఓబీ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంటకు పైగా గేట్ మూసివేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే శాఖతో చర్చించి వెంటనే ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రజల రవాణా భద్రత దృష్ట్యా ఆర్‌ఓబీ నిర్మాణం అత్యవసరమని ఎంపీ అభిప్రాయపడ్డారు.

## ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను మార్చండి.

• ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి..



వనపర్తి,జూలై 14 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):
పాత గౌతమ్ పబ్లిక్ స్కూల్ దగ్గర ప్రమాద బరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను అక్కడినుంచి మార్పు చేయాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్ కుమార్ జిల్లా కలెక్టర్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆయన వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలం వచ్చిందంటే చాలా ప్రమాద భరితంగా ఉందని రోడ్డుకు, ఇండ్లకు ఆనుకొని హై వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్ ఉందని దీనివల్ల గతంలో ఒక మూగ మేక పిల్ల చనిపోయిందని, చిన్నపిల్లలు ట్రాన్స్ఫార్మర్ పక్కన ఆడుకుంటున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అక్కడినుండి మార్పు చేయాలని ఆయన వినతిపత్రంలో కోరారు. గతంలో విద్యుత్ శాఖ ఏ ఈ , ఎస్ ఇ లకు, మున్సిపల్ కమిషనర్ కు, విద్యుత్తు లైన్ మేన్ లకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన ఇంతవరకు తొలగించలేదని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.

## నవాబుపేట వాగులో అక్రమ ఇసుక రవాణాపై గ్రామస్థుల ఆందోళన



**చిగురుమామిడి, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా చివరి సరిహద్దు గ్రామమైన నవాబుపేట వాగులో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటుండటంతో, అధికారులు పట్టించుకోరన్న ధీమాతో అక్రమాదారులు ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. వాగుకు సరిహద్దులు నిర్ణయించి, ఇసుక తరలింపును అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటే, వ్యవసాయానికి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్టల అజయ్ కుమార్, టీఆర్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, బోయినీ వంశీకృష్ణ, బోయినీ హరీష్, మట్టి ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



**కల్వకుర్తి, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణం విలేకరుల సమావేశంలో మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం తగదు అన్నారు అంతేకాకుండా, శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ కొబ్బరికాయలు కొట్టిన నాయకులు , ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్య ను కల్వకుర్తిలో తిరగనివ్వం అని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నాము ఒకసారి గెలవడమే గగనమైన కల్వకుర్తి లాంటి చైతన్యమైన నియోజకవర్గంలో అభివృద్ధి చేయ్యని నాయకుడైతే మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచేవాడా! ప్రజలు రాబోయే రోజులల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని నాయకులను తిరగనివ్వరని గుర్తించుకోవాలి అని అన్నారు తులం బంగారం, ఆడబిడ్డలకు స్కూటీలు , మహిళలకు రెండు వేల ఐదు వందలు , ఇలాంటి హామీలు నెరవేరనందుకు మీ కాంగ్రెస్ నాయకులను ప్రజలు తిరగ నివ్వరు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్ సింగం విజయ్ గౌడ్ ,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ షాహిద్ ,కౌన్సిలర్లు సైదులు గౌడ్ ,తాహెర్ అలీ,సీనియర్ నాయకులు ముత్యాల నరేష్ , నాగేష్ గౌడ్ లు మరియు తదితరులు ఉన్నారు.

## కమాన్‌పూర్‌లో అక్రమ కట్టడాలపై దళిత రైతుల ధర్నా



**పెద్దపల్లి, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమాన్‌పూర్ మండలంలోని 247 సర్వే నంబర్‌లోని ఇబ్రహీం కుంట అలియాస్ పోచమ్మ కుంట భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించి పట్టాలు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని దళిత రైతులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కుక్క రవీందర్, SFI జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ మాట్లాడుతూ, ఇనగంటీ భాస్కర్ రావు అనే వ్యక్తి కుంట శిఖం భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపట్టడం వల్ల కుంట కింద ఉన్న రైతులకు నష్టం జరుగుతోందన్నారు. తహసీల్దార్, ఆర్డీఓలకు పలు వినతులు ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని, ఎమ్మార్వో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ చొరవ తీసుకుని దళిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కమాన్‌పూర్ రైతులను ఐక్యపరిచి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అరవింద్, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డిలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్

**• రైతులకు మంత్రి తుమ్మల సూచనలు**

**షాబాద్, జూలై 14(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా పచ్చబడితే తెలంగాణ మొత్తం పచ్చబడుతుందని, ఆయిల్ పామ్ పంట 40 ఏళ్ల వరకు లాభాలు ఇచ్చే పంటగా నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండలంలోని పెద్దవీడు గ్రామంలో జరిగిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మంత్రి తుమ్మల, రైతులు భూములు అమ్మకుండా పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 3 వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా, ఈ ఏడాది మరో 3 వేల ఎకరాలు పెంచే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. రైతుల తోటల వద్దకే కంపెనీలు వచ్చి పంట సేకరిస్తాయని, ధర, రవాణా సమస్యలు ఉండవని, కొనుగోలు వెంటనే ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందని మంత్రి హామీ ఇచ్చారు. దేశానికి 100 లక్షల మెట్రిక్ టన్నుల ఆయిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం 3 లక్షల టన్నులే ఉత్పత్తి అవుతోందని, లక్షన్నర కోట్ల రూపాయల విలువైన ఆయిల్ దిగుమతులు జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు వీలుందని,





కనీసం 10–15 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే దేశానికి సరఫరా చేయగలమన్నారు. రానున్న 2–3 ఏళ్లలో 10 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు నిర్మించనున్నట్లు, సిద్ధిపేటలో వచ్చే నెలలో ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని తెలిపారు. చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే 4 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రైతు భరోసా నిధులుగా 323.50 కోట్లు, రుణమాఫీ కింద 747.41 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. సర్దార్ నగర్ మార్కెట్ అభివృద్ధికి 2 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హార్టికల్చర్ డైరెక్టర్ యస్మిన్ బాషా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహదేవ్‌పూర్‌లో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి శ్రీధర్‌బాబు హామీ

**మహదేవ్‌పూర్, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో గివ్ ఫౌండేషన్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షూస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థులకు షూస్, స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేశారు. ఖేల్ ఇండియాలో



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక వసతులు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు, ఉచిత యూనిఫామ్స్, నూతన డైట్ మెనూ, డ్యూయల్ డెస్క్‌లు వంటి చర్యలతో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహదేవ్‌పూర్ పాఠశాల అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా 15 కోట్ల ప్రణాళిక సిద్ధమైందని, త్వరలో శంకుస్థాపన జరుగుతుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బాలికల కోసం సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గమనించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ద్వారా ఉపాధి అవకాశాలు

**• మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని, జూలై 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహిళా శ్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం చేపట్టిన పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గంలోని కాటారం, మహదేవ్‌పూర్, మహాముత్తారం, పలిమెల, మల్హర్ మండలాల్లో సెర్ఫ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డీలేని రుణాలు ?69 లక్షలు, బ్యాంక్ లింకేజీ 10.30 కోట్లు, భీమా పథకాలు 66 లక్షలు మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా కోటీశ్వర్లుగా మార్చేందుకు ప్రభుత్వం శక్తివంతమైన ప్రణాళికలతో ముందుకొస్తోందన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరా మహిళా క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు, కుట్టు శిక్షణ, పెట్రోల్ బంకులు వంటి రంగాల్లో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. వస్తు ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, సంఘాల ద్వారా విద్యుత్




విక్రయం వంటి మార్గాలు ద్వారా ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో 3161 మహిళా సంఘాల్లో 32,070 మంది సభ్యులు ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో ఒక్క పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని విమర్శించారు. ఉచిత విద్యుత్ (200 యూనిట్లు), 500 గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ప్రజలను ఆర్థికంగా చేర్చుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృత చర్యలు తీసుకుంటోందన్నారు. మహదేవ్‌పూర్, గణపురంలో పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫాం కుట్టు కేంద్రాలు వంటి ప్రాజెక్టులు అమలవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న 6 రైతు కుటుంబాలకు 30 లక్షల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మహిళా సమాఖ్య నాయకులు

# బిజినెస్

## అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో సెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్‌ల అమ్మకాల ఒత్తిడితో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. సోమవారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఈ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఇక ఏ దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. చివరగా స్వల్పంగా కోలుకోవడంతో నష్టాలు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,537.87 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఒక దశలో 82,010.38 పాయింట్లకు పడిపోయింది. చివరకు 247.01 పాయింట్లు పతనమై.. 82,253.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 67.55 పాయింట్లు తగ్గి 25,082.30 వద్ద స్థిరపడింది.ట్రేడింగ్‌లో 1,991 షేర్లు లాభపడగా.. 2,020 షేర్లు పతనమయ్యాయి. జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. ఎటర్నల్, టైటాన్ కంపెనీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ ఇకశాతం తగ్గింది. ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ 0.5-1 శాతం పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. ఇక సోమవారం డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 19 పైసలు తగ్గి 85.99 వద్ద ముగిసింది.

# పతంజలి 6జీ స్మార్ట్‌ఫోన్ తీసుకురాబోతుందా?

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలో నిజమెంత

సోషల్ మీడియాలో ఇటీవల ఓ వార్త హల్‌చల్ చేస్తున్నది. ఇది అందరినీ షాక్‌కు గురి చేస్తున్నది. యోగా గురువు బాబా రాందేవ్ పతంజలి కంపెనీ తక్కువ ధరకు అత్యాధునిక ఫీచర్లతో 6జీ స్మార్ట్‌ఫోన్ విడుదల చేయబోతుందని వార్త చక్కర్లు కొడుతున్నది. 250 మెగాపిక్సల్ మెయిన్ కెమెరా, 200 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్ తదితర ఫీచర్ల స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వివరాల ప్రకారం పతంజలి స్మార్ట్ మొబైల్ రియర్‌లో 250 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, 13మెగా పిక్సల్, 33 మెగా పిక్సల్ సపోర్టింగ్ కెమెరా, సెన్సార్లతో పాటు ఫ్రంట్‌లో 28 మెగా పిక్సల్ సెల్ఫీ కెమెరా, 6.74-అంగుళాల సూపర్ AMOLED డిస్‌ప్లే (144 Hz రిఫ్రెష్ రేట్),



మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ప్రాసెసర్, 12జీబీ ర్యామ్, టీబీ స్టోరేజ్, 7000 mAh బ్యాటరీ, కేవలం 15 నిమిషాల్లో 100 శాతం చార్జ్ చేసే 200 W ఛార్జింగ్ సపోర్ట్‌తో మొబైల్‌ను లాంచ్ చేసున్నారనే ప్రచారం జరుగుతున్నది.ఈ ఫోన్ ధర కేవలం రూ.25వేల నుంచి రూ.33వేల వరకు ఉంటుందని.. పతంజలి యాప్‌లో ఫోన్‌లో ఇన్‌బిల్ట్ యాప్స్‌గా వస్తాయంటూ పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, ఇందులో ఏమాత్రం నిజం లేదని తేలింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫేక్ అని మార్కెట్‌కు చెందిన పలువురు పేర్కొంటున్నారు. పతంజలి ఆయుర్వేదం, అనుబంధ సంస్థ ఇప్పటి వరకు అధికారికంగా స్మార్ట్‌ఫోన్ బిజినెస్‌లోకి వస్తున్నట్లు ప్రకటించలేదు. అయితే, ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 6జీ టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం పరిశోధనా, అభివృద్ధి దశలోనే ఉన్నది. ప్రపంచంలోని అతిపెద్ద టెక్ కంపెనీలు ఆపిల్, శామ్‌సంగ్ సైతం 6జీకి సైతం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో పతంజలి వంటి ఎఫ్‌ఎంసీజీ కంపెనీ అత్యాధునిక ఫీచర్లతో స్మార్ట్‌ఫోన్ విడుదల చేయడం అసాధ్యమే. అయితే, సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ సైతం స్పందించలేదు.

# వెండి ధగధగలు

### ఒకే రోజు కిలోకు రూ.5వేలు పెరిగిన ధర..!

బంగారం, వెండి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. బంగారం స్వల్పంగా.. పెరగ్గా వెండి మాత్రం భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. అమెరికా సుంకాల అనిశ్చితి మధ్య డాలర్ బలహీనపడింది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లోహాలపై ఆసక్తి చూపడంతో డిమాండ్ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం వెండి ధర రూ.5వేలు పెరిగి కిలోకు రూ.1.15లక్షలకు చేరుకుంది. శనివారం కిలోకు రూ.4500 పెరిగిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.200 పెరిగి తులానికి రూ.99,570కి చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి రూ.200 పెరగడంతో రూ.99వేల మార్క్‌ను అందుకుంది. ఇల్ ఇండియా సరాఫా అసోసియేసన్ ధ్రువీకరించింది. కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి ఫ్యూచర్స్ రూ.2,135 పెరిగి కిలోకు రూ.1,15,136 రికార్డు స్థాయికి చేరుకున్నాయి.




# స్పోర్ట్స్

## లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా ఓటమి.. జడేజా పోరాటం వృథా..!

ఇంగ్లండ్ వేదికగా లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగిన మూడో టెస్టులో టీమిండియా ఓటమిపాలైంది. 22 పరుగుల తేడాతో భారత్‌పై ఇంగ్లండ్ విజయం సాధించింది. టీమిండియా తరపున ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చేసిన ఒంటరి పోరాటం వృథా అయ్యింది. ఈ మ్యాచ్‌లో విజయంతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో 2-1 తేడాతో ఆధిక్యంలోకి ఉన్నది. బెన్ స్టోక్స్ నేతృత్వంలోని జట్టు లీడ్స్ టెస్ట్‌లో భారత్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. శుభ్‌మన్ నేతృత్వంలోని భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 336 పరుగుల తేడాతో గెలుచుకుంది.లార్డ్స్ టెస్ట్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో పది వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. జోరూట్ (104), జేమీ స్మిత్ (51), బ్రైడాన్ కార్స్ (21) పరుగులు చేశారు. టీమిండియా సైతం తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కేఎల్ రాహుల్ (100), రిషబ్ పంత్ (74), రవీంద్ర




జడేజా (72) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 పరుగులకు కుప్పకూలింది. టీమిండియాకు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత జట్టు కేవలం 170 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. రవీంద్ర జడేజా (61నాటౌట్), కేఎల్ రాహుల్ (39) మినహా ఎవరూ రాణించలేదు. జడేజా బుమ్రా, సిరాజ్‌తో కలిసి టీమిండియాను గెలిపించేందుకు కష్టపడ్డా అతని శ్రమ అంతా వృథా అయ్యింది. 74.5 ఓవర్‌లో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ అవుట్ అవడంతో టీమిండియా పోరాటం ముగిసింది. షోయబ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, బంతి బ్యాట్‌పై నుంచి క్రీజులో పడి స్టంప్స్‌ను తాకింది. బంతి వికెట్లను తాకడంతో సిరాజ్ సైతం షాక్‌కు గురయ్యాడు. దాంతో ఇంగ్లండ్ ప్లేయర్స్ సంబరాల్లో మునిగిపోగా.. టీమిండియా ప్లేయర్స్ అంతా షాక్ అయ్యారు. ఇక ఇంగ్లండ్-భారత్ మధ్య నాలుగో టెస్ట్ ఈ నెల 23-27 మధ్య మాంచెస్టర్‌లో ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరుగనున్నది.

## ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్




హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్ నియమితుయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అతను ఆ బాధ్యతలు స్వీకరించనున్నాడు. ఇప్పటి వరకు ఎస్ఆర్‌హెచ్ జట్టుకు జేమ్స్ ఫ్రాంక్లిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. కోచింగ్ స్టాఫ్‌లో కొత్త సభ్యుడు వచ్చాడని, వెల్కమ్ ఆరన్ అని ఎస్ఆర్‌హెచ్ జట్టు తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. ఇండియా తరపున 2011 నుంచి 2015 వరకు ఆరన్ 9 టెస్టులు ఆడాడు. స్వదేశీ క్రికెట్‌లో అతను జార?ండ్‌కు ఆడేవాడు. ఇటీవలే అతను డొమెస్టిక్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఓ దశలో 150 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసే ఆరన్.. చాలా త్వరగా టెస్టు కెరీర్‌ను ముగించాడు. తరుచూ గాయాలు కావడంతో అతను ఎక్కువగా జాతీయ జట్టుకు ఆడలేకపోయాడు.

## ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పిన మిస్టర్ 360.. ప్రమోషన్‌కు టైం ఇదేనంటూ..

భారత క్రికెట్ స్టార్ సూర్యకుమార్ యాదవ్, అతని భార్య దేవిశా శెట్టి త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారని సూచిస్తూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇటీవల ఒక టీవీ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ జంట తమ కుటుంబ విస్తరణ గురించి ఆసక్తికరమైన సంకేతాలను ఇచ్చారు. భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, అతని భార్య గీతా బస్రా హోస్ట్ చేస్తున్న 'హూ ఈజ్ ది బాస్' అనే షోలో సూర్యకుమార్ యాదవ్, దేవిశా శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల గురించి అడిగిన ప్రశ్నకు దేవిశా స్పందిస్తూ, "ఇదే సరైన సమయం" అని నవ్వుతూ సమాధానం ఇచ్చింది. సూర్యకుమార్ యాదవ్ కూడా "కుటుంబ ఒత్తిడి లేదని, లైఫ్ సెటిల్ చేసుకోవాలని అనుకున్నామని, ఇప్పుడు అంతా సెట్ అయిందని, ఇది పర్ఫెక్ట్ టైమ్" అని వ్యాఖ్యానించాడు. వీరిద్దరి మాటలు, బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే, త్వరలోనే వారి కుటుంబంలోకి కొత్త సభ్యుడు రాబోతున్నారని



అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సూర్యకుమార్ యాదవ్ అభిమానులు, క్రికెట్ ప్రియులు ఈ వార్త పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్, దేవిశా శెట్టి 2016లో వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి ఈ ఇద్దరు తమ ప్రేమను, అనురాగాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ అభిమానుల మన్ననలు పొందారు. క్రికెట్ కెరీర్‌లో దూసుకుపోతున్న సూర్యకుమార్ యాదవ్, వ్యక్తిగత జీవితంలోనూ ఈ శుభవార్తతో మరింత సంతోషంగా ఉన్నారు. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ తన గాయం నుంచి కోలుకుంటూ, అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు. ఈ దశలో ఈ శుభవార్త అతని కుటుంబానికి మరింత ఆనందాన్ని ఇస్తుందని చెప్పవచ్చు.